



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మార్చి 23, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర





**ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు**

**సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి**

**ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి**

**చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు**

చెన్నై: డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం

మిగతా 2లో



# తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

**ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం**

**ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం**

**కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్**

గజ్వేల్: రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో

మిగతా 2లో

# దేశం యావత్తూ ఎపి వైపు చూస్తోంది

**కష్టపడే చంద్రబాబే మాకు నిరంతర స్ఫూర్తి**

**ఆయన బాటలోనే అభివృద్ధి వైపు అడుగులు**

**వాననీటిని ఒడిసిపడితే రాయలసీమ..ఇక రతనాల సీమే**

**పూడిచెర్ల గ్రామంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**అభివృద్ధి కోసం ప్రజలు కూడా కలసి రావాలన్న పవన్ కళ్యాణ్**

2 లో





# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

**నిధులకు కొరత లేదన్న డిప్యూటి సిఎం**

**రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

హైదరాబాద్: దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

**వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా**

**పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క**

హైదరాబాద్: అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్

మిగతా 2లో





# చందర్ యాత్ర అభినందనీయం

**గోదావరి గోసకు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం**

గజ్వేల్: గోదావరి గోస పేరుతో గోదావరిఖని నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్ర చేపట్టిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంఘీభావం ప్రకటించారు. శనివారం నాడు ప్రజ్ఞాపూర్‌కు చేరుకున్న పాదయాత్ర వద్దకు వచ్చిన కల్వకుంట్ల కవిత గోదావరి గోస పాదయాత్రకు స్వాగతం పలికి ఈ సందర్భంగా కోరుకంటి చందర్‌ను అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేశాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి మేడిగడ్డపై దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బ్యారేజీకి పర్రె పట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించడం, ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏను పంపించడం

మిగతా 2లో

# స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

**బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను: బండిసంజయ్**

హైదరాబాద్: స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా

మిగతా 2లో



# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

**డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం**

**కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్: కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం

మిగతా 2లో



# నేడు తాజ్‌పూర్ అనంతరం గ్రామాల మైనార్టీ కుటుంబాలకు రంజాన్ కానుకల పంపిణీ

## ఆర్‌ఎస్‌కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనార్టీలకు రంజాన్ తోఫా

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ మైనార్టీలకు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రతి సంవత్సరం (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ చైర్మన్, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రం జాన్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకొని, నేడు 23-03-2025 ఆదివారం ఉదయం 10 గంటలకు తాజ్ పూర్, అనంతరం గ్రామాల మైనార్టీ కుటుంబాలకు రంజాన్ కానుకల పంపిణీ చేయనున్నారు,

**ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ**

రంజాన్ ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన నెలగా పరిగణించబడుతుంది. రంజాన్ ఆధ్యాత్మిక ప్రగతి. ప్రార్థన మరియు దైవభక్తిని పెంపొందించే సమయం. ఈ రంజాన్ పవిత్ర మాసం లో మైనార్టీలకు సేవ చేయడం నాకు ఎంతో తృప్తిని ఇస్తుందని తెలిపారు రానున్న రంజాన్ మాసంలో భువనగిరి మండల వ్యాప్తంగా మైనార్టీలకు రంజాన్ కానుకలు అందించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు




# బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రోడ్లే వేయలేదు



హైదరాబాద్, మార్చి 22 : "మేం అటు ఇటు ఎక్కడికీ పోం. పదేళ్లు ఇక్కడే (అధికారంలో) ఉంటాం. మీ (బీఆర్ఎస)లాగా ఎక్కువ మాట్లాడం.. పని ఎక్కువ చేస్తాం" అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసెంబ్లీలో అన్నారు. శనివారం ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ సభ్యుడు వేముల ప్రశాంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి సమాధానమిచ్చే క్రమంలో విమర్శలు, ప్రతివిమర్శలు చోటుచేసుకున్నాయి. కోమటిరెడ్డి మాట్లాడిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం అసెంబ్లీ బయట కూడా వీరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా 'ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రహదారుల నిర్మాణం' అనే అంశంపై వచ్చిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి సమాధానమిస్తూ.. తాము పీపీపీ విధానంలో కాకుండా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్)లో రోడ్లు వేస్తామన్నారు. ఈ విధానంలో 2016లో జాతీయ హైవేను ప్రారంభించి, ఇప్పటికే 8 రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. అయితే రోడ్ల పనులపై మంత్రి సూటిగా సమాధానం చెప్పాలని, అటు ఇటు పోవద్దని వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. దీంతో తాము ఎక్కడికీ పోమని, పదేళ్లు ఇక్కడే ఉంటామని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ఆరేళ్ల క్రితం తాను భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఏ విధంగా ఉందో... ఈ రోజు కూడా అలాగే ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క మంచి పని అయినా చేశారేమో చెప్పాలన్నారు.

**రోడ్ల మీద ఏమీ రాదని వదిలేశారు..!**

"మీ ప్రాధాన్యం కాళేశ్వరం, లిఫ్టులు మాత్రమే. రోడ్ల మీద ఏమీ రాదని.. వాటిని ప్రాధాన్యంలేని జాబితాలో పెట్టారు. ప్రశాంత్‌రెడ్డికేమో సచివాలయం కట్టాలి.. ప్రగతిభవన్, ఫామ్‌హౌసలలో యాగాలు చూసుకోవాలి.. అదే పని. కానీ, నాకు యాగాలు, యజ్ఞాలు లేవు. రోడ్లు వేయాలె.. బ్రిడ్జి కట్టాలె.. ఇవే నా పనులు" అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలను ప్రశాంత్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. "పదేళ్లు రోడ్లు వేశామా? లేదా? గుంతలు పూడ్చలేదని నా క్యారెక్టర్‌ను అసాసినేట్ చేస్తే ఎలా? సీఆర్ఎఫ్ నిధులు తెచ్చామా? లేదా? ప్రభుత్వ శాఖ నుంచి పత్రాలు తెప్పించుకొని మీరే (స్పీకర్) పరిశీలించండి" అని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మొత్తం రోడ్లు, భవనాల శాఖకు చెందిన రోడ్ల పురోగతి మందగించిందన్నారు. గతంలో ప్రారంభించిన రోడ్లు కూడా ఆగిపోయాయని, కాంట్రాక్టర్లు కూడా బిల్లులు రావడం లేదంటున్నారని తెలిపారు. 17 వేల కిలోమీటర్లు రూ.28 వేల కోట్లతో టార్గెట్ పెట్టారని, ఇవన్నీ ఆర్‌అండ్‌బీ రోడ్లేనా, లేక పంచాయతీ రోడ్లో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను యాగాలు చేస్తానని, తనకు భక్తి ఉందని అన్నారు.

**హ్యామ్ పేరుతో భారం వేస్తారా?**

హ్యామ్ రోడ్లతో పదేళ్లపాటు ఆర్థిక భారం వేస్తారా? రోడ్ల ఎంపిక ఏ విధంగా చేశారు? శాసనసభ్యుల భాగస్వామ్యం ఉందా? అని బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు ప్రశ్నించారు. అయితే, "ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ బ్రిడ్జి కడితే మేం అడ్డం పడుకున్నామా? 57 వేల ఉద్యోగాలు మీరే ఇచ్చామంటున్నారు.. మరి నియామక పత్రాలు ఇవ్వడానికి టైం ఎందుకు దొరకలేదు? బంగారు తెలంగాణ అంటూ మొత్తం నాశనం చేశారు. మామ, అల్లుడు, కొడుక్కి అటాక్ చేయడం ఒక్కటే తెలుసు." అంటూ కోమటిరెడ్డి ధ్వజమెత్తారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు.. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదంటూ సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం.. రోడ్లు, భవనాల శాఖపై తాము అడిగిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి శాసనసభలో తప్పుడు సమాధానం ఇచ్చారంటూ హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి.. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఇందుకు వెంకట్‌రెడ్డికి సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మంత్రి సమాధానం పూర్తిగా అవాస్తవమని పేర్కొంటూ ఆధారాలు సమర్పించారు. శాసనసభలో పచ్చి అబద్ధాలు మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటనలో ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు.. మంత్రి కోమటిరెడ్డి అసెంబ్లీలోని తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. దళితుడిని సీఎంను చేస్తానని లక్షల సార్లు చెప్పి, మాట తప్పిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకోవాలన్నారు.



# ఆలు లేదు.. చూలు లేదు.. డీలిమిటేషన్‌పై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: డీలిమిటేషన్‌కు విధి విధానాలు ఇంకా ఖరారే కాలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీరు ఆలు లేదు.. చూలు లేదు.. అన్నట్లుగా ఉందంటూ చెన్నైలో జరిగిన డీలిమిటేషన్ సమావేశంపై ఆయన వ్యాఖ్యానించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాదికి అన్యాయం అంటూ అపోహలు సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే అపోహలు సృష్టిస్తున్నాయని దుయ్యబట్టారు. బీజేపీపై విషం కక్కడమే వారి అజెండా అని.. దక్షిణాదిపై మోదీకి ప్రత్యేకమైన ప్రేమ ఉంది. ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగదని కిషన్‌రెడ్డి అన్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నా పార్టీ బీజేపీ. దక్షిణాది అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది. దక్షిణ భారతదేశానికి సంబంధించి వీళ్ల సర్టిఫికెట్? అవసరం లేదు" అంటూ కిషన్‌రెడ్డి మండిపడ్డారు. "అన్ని ప్రాంతాలకు బీజేపీ సమ న్యాయం చేస్తోంది. స్టాలిన్‌కు దురద పుడితే రేవంత్, కేటీఆర్ వెళ్లి గోకుతున్నారు. డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే లేని పోని హడావుడి చేస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కేంద్రం మీద బురద చల్లుతున్నారు" అని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# 'ఎస్ఎల్‌బీసీ'పై రేపు సీఎం సమీక్ష

## 12 ఏజెన్సీల ఉన్నతాధికారులతో భేటీకానున్న రేవంత్‌రెడ్డి

## హాజరుకానున్న జాతీయ, అంతర్జాతీయ నిపుణులు

## ఇకపై ఏం చేయాలనే విషయమై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

మహబూబ్‌నగర్: శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం కూలిన ఘటనలో గల్లంతైన కార్మికులను వెలికితీసేందుకు నెల రోజులుగా జరుగుతున్న సహాయక చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో వ్యూహం మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం శాసనసభ కమిటీ హాల్‌లో సహాయక చర్యలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 ఏజెన్సీల ఉన్నతాధికారులను ప్రభుత్వం ఈ సమావేశానికి పిలిచింది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) మాజీ డీజీ/ఆర్మీ మాజీ ఈఎన్‌సీ జనరల్ హర్పాల్ సింగ్, సొరంగాలకు సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ నిపుణుడు క్రిస్ కూపర్, బీఆర్ఓ అదనపు డీజీ కేపీ పురుషోత్తం, మరో సొరంగాల నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రాలను సైతం ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ భేటీకి రప్పిస్తోంది. ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమిటి? ఎంత పురోగతి సాధించారు? ఇంకా తీసుకోవాల్సిన చర్యలేమిటి? గల్లంతైన కార్మికులను వెలికితీసేందుకు ఇంకేం చేయాలి? అనే అంశాలపై ఆయా శాఖలు/సంస్థల అధికారులు ఈ సమీక్షలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. అవసరమైతే సహాయక చర్యలను సోమవారం ఒక రోజు నిలుపుదల చేసి ఈ కీలక సమావేశానికి హాజరు కావాలని వారిని ప్రభుత్వం కోరింది. గత నెల రోజులుగా 650 మంది సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేయగా గల్లంతైన 8 మంది కార్మికుల్లో ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. సొరంగం కుప్పకూలిన ఫాల్ట్ జోన్‌లోని మట్టి, బండ రాళ్ల శిథిలాల కింద మిగిలిన ఏడుగురు నలిగిపోయి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతుండగా ఆ ప్రాంతంలో తవ్వకాలు నిర్వహిస్తే మళ్లీ సొరంగం కూలిపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఆచితూచి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొననున్నారు.



**సహాయక చర్యలకు రూ.5 కోట్లు విడుదల**

ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిన ఘటనలో గల్లంతైన కార్మికులను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న సహా యక చర్యలకు రూ. 5 కోట్లను మంజూరు చేస్తూ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశా రు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జీరో పాయింట్ వద్ద 40 మీటర్ల పరిధిలో సహాయక చర్యలు చేపట్టడం ప్రమాదకరమని అధికారులు తేల్చారు. ఆ ప్రాంతంలో సిమెంట్ సెగ్మెంట్స్ కుంగినట్లు నిర్ధారణ కు వచ్చి 'డీ1'వద్ద ఇనుప కంచె ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఇక అక్కడ సహాయక చర్యలు కష్టమేన ని తెలుస్తోంది. ఈ క్రమంలో ఆచూకీ లభించని ఏడుగురి గుర్తింపుపై నీలినీడలు కమ్ముకున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఐక్యంగా పోరాడుదాం.. బీజేపీని అడ్డుకుందాం

29 పైసలే వెనక్కి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌కు రూపాయికి రెండు రూపాయల 73 పైసలు అందుతున్నాయి. బిహార్‌కు ఆరు రూపాయల ఆరు పైసులు, మధ్యప్రదేశ్‌కు రూపాయి 73 పైసలు వెనక్కి పొందుతున్నాయి. అదే కర్ణాటక కేవలం 14 పైసలు, తెలంగాణ 41 పైసలు, కేరళ 62 పైసలు మాత్రమే వెనక్కు పొందుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్నుల వాటా చెల్లింపులు క్రమంగా తుగ్గుతున్నాయి. చివరికి జాతీయ ఆరోగ్యమిషన్ కేటాయింపుల్లోనూ ఉత్తరాది రాష్ట్రాలకే 60%-% 65 శాతం నిధులు దక్కుతున్నాయి.

**అలా పునర్విభజనను ఒప్పుకోం..**

మనది ఒకే దేశం.. దానిని గౌరవిస్తాం.. కానీ జనాభా ప్రాతిపదికున పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించం. అది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ అధికారాన్ని కుదిస్తుంది. మంచి ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలకు శిక్షగా మారుతుంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ గళం కోల్పోతాయి. ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు దేశంపై ఆధిపత్యం చెలాయిస్తాయి. ఈ అసమగ్రమైన పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా బీజేపీని అడ్డుకుందాం. దక్షిణాది ప్రజలు, పార్టీలు, నాయకులు ఏకం కావాలి.

**వాజ్‌పేయి విధానాన్ని అనుసరించండి..**

ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర కూడా ఉంది. ఈ దృష్ట్యా ప్రొరేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుంది. 1976లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సీట్ల సంఖ్యను పెంచకుండా ఏ విధంగా పునర్విభజన ప్రక్రియ జరిపిందో.. ఆ విధానాన్నే ఇప్పుడు అనుసరించాలి. 2001లో వాజ్‌పేయి ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియను అదే తరహాలో ప్రారంభించింది. ఇప్పుడు అదే విధానాన్ని పాటించేలా.. మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో, సంఖ్యలో ఎటువంటి మార్పు తీసుకురాకుండా పునర్విభజన ప్రక్రియ చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తెద్దాం. ఈ అంశంపై తర్వాతి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహిద్దాం. పోరాటాన్ని ఎలా ముందుకు తీసుకెళదామనే అంశంపై ఆ సమావేశంలో చర్చిద్దాం. ఈ పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తాం.."అని రేవంత్ చెప్పారు.

**చెన్నై శ్రీకారం.. హైదరాబాద్ ఆకారం: రేవంత్ ట్వీట్**

హైదరాబాద్: ఉత్తరాదిని గౌరవిస్తామని.. రాజకీయాల్లోనైనా, విద్యావ్యవస్థలో నైనా పెత్తునాన్ని మాత్రం సహించబోమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తి ప్రకారం హక్కుల సాధనలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్'వేదికగా పోస్టు చేశారు. "ఈ పుణ్యభూమి అంబేద్కర్ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్ల సమాఖ్య స్ఫూర్తిని, సామాజిక న్యాయాన్ని, సమాన హక్కులను పొందింది. కేవలం రాజకీయ ప్రయోజన కాంక్షతో పునర్విభజనను అస్త్రంగా ప్రయోగించి ఆ హక్కులను విచ్ఛిన్నం చేస్తామంటే మౌనంగా ఉండలేం. ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడం. ఈ ధర్మ పోరాటానికి చెన్నై శ్రీకారం చుట్టింది. ఇక హైదరాబాద్ ఆకారం ఇస్తుంది"అని పేర్కొన్నారు.

# జస్టిస్ యశ్వంత్‌పై విచారణకు త్రిసభ్య కమిటీ

విధులు అప్పగించవద్దని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కె.ఉపాధ్యాయను సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశించారు.

**సీజేఐకి నివేదిక సమర్పించిన జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ**

జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నోట్ల కట్టలు లభ్యమైన ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ తమ నివేదికను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు సమర్పించారు. యశ్వంత్ వర్మ ఇంట్లో నగదు లభించడంపై జస్టిస్ డి.కె.ఉపాధ్యాయ అంతర్గత విచారణ చేపట్టారు. సాక్ష్యాధారాలు, సమాచారం సేకరించారు. సంబంధిత అధికారులతో చర్చించారు. అన్ని అంశాలతో నివేదిక సిద్ధం చేసి, సీజేఐకి అందజేశారు. దీని ఆధారంగా జస్టిస్ యశ్వంత్ వర్మపై సుప్రీంకోర్టు తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

# దక్షిణాదిపై వివక్ష మరింత పెరిగింది



మండిపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా చెన్నైలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివరాలు కేటీఆర్ మాటల్లోనే.. "కేసీఆర్ ఆధ్వర్యంలో 14 ఏళ్లపాటు తెలంగాణ ఉద్యమం నడిపాం. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలు స్ఫూర్తిగా తీసుకున్నాం. అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడటంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేపట్టబోతున్న నియోజకవర్గాల పునర్విభజనతో అనేక నష్టాలు ఎదురవుతాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వివక్షాపూరిత విధానాలతో దక్షిణాదికి అనేక నష్టాలు జరుగుతున్నాయి. అందరం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం. కానీ దేశ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న రాష్ట్రాలకు నష్టం కలిగిస్తూ, దేశాన్ని వెనక్కి నెడుతున్న రాష్ట్రాలకు లాభం చేకూర్చే విధంగా ఈ డీలిమిటేషన్ విధానం ఉంది.

**నియంతృత్వంవైపు దారి తీస్తుంది..**

దేశంలో ఒక ప్రాంతం ఇంకో ప్రాంతంపై ఆధిపత్యం చలాయించే విధంగా ఉండరాదన్నది ప్రజాస్వామ్య స్ఫూర్తి. ఇది కేవలం ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల వ్యవహారం కాదు.. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం జరుగుతున్న అంశం. పరిపాలన, ఆర్థిక అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి. దేశ జీడీపీలో 36 శాతం భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి. డీలిమిటేషన్ అంశం కేవలం పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గడానికే పరిమితం కాదు. ఆర్థికపరమైన నిధుల కేటాయింపులో కూడా తీవ్ర నష్టం జరగబోతోంది. నిధుల కేటాయింపులో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు పరిస్థితులు దారి తీసే అవకాశం ఉంది.

**సమాఖ్య స్ఫూర్తికి విఘాతం..**

కేవలం జనాభా ఆధారంగా పార్లమెంటు సీట్ల పెరుగుదల జరిగితే దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉంది. అందరం భారతీయులమే. కానీ మనందరికీ, ఆయా ప్రాంతాలకు ప్రత్యేక అస్తిత్వం ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు. విభిన్న భాషలు, సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమాఖ్య దేశం మనది అన్నది గుర్తుంచుకోవాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోయే 2047 నాటికి సూపర్ పవర్ కావాలంటే.. అభివృద్ధి సాధించిన రాష్ట్రాలకు ప్రోత్సాహం లభించాలి. అంతేతప్ప శిక్షించకూడదు. డీలిమిటేషన్ అనేది ఆర్థికాభివృద్ధి, అభివృద్ధి వంటి అంశాలపైనే జరగాలి. ఇంత నష్టం జరుగుతున్నా మాట్లాడకుంటే చరిత్ర క్షమించదు." అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రవాణా మీద ఆధారపడి బతుకుతున్న మా మీద కార్పొరేట్ కంపెనీల పెత్తనమేంది.

**తెలంగాణ మైన్స్ అండ్ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్**



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్తెలంగాణ రాష్ట్రంలో టీజీఎండీసీ రెండు విధానలుమా బండ్లకేమో పాసింగ్.సాండ్ బజార్ బండ్లకేమో ఓవర్ లోడ్ అనుమతిస్తారా.మా బండ్లకేమో 35 టన్నులకు సీనరేజీ కట్టించుకొని 33 టన్నులే లోడ్ చేస్తారా.సాండ్ బజార్ బండ్లకేమో డైలీ లోడింగ్ 35 టన్నులు నింపుతారు.మా బండ్లకేమో 1-3 రోజులకు ఒక ట్రిప్ లోడ్ చేస్తారా. అదే సాండ్ బజార్ బండ్లకు డైలీ లోడ్ చేస్తారు ఎందుకు.?మా బండ్లల్లో 35 టన్నులు వస్తే ఓవర్ లోడు అని కేసుల రాస్తారుఅదే సాండ్ బజార్ బండ్లలో 34-36 టన్నులు వస్తే అది పాసింగా.ఒకే రాష్ట్రంలో రెండు విధానాలా.దీని వెనక ఏదో పెద్ద కుట్ర ఉన్నదనిపిస్తుంది అని అన్నారు అందులో పందుల యాదగిరి, దానికి తగు కారణాలు తెలియాల్సి ఉంది అన్నారు. అనేక సంవత్సరాలుగా ఇసుక రవాణా మీద ఆధారపడి బతుకుతున్న మా మీద కార్పొరేట్ల పెత్తనమేంది..పాసింగ్ లోడ్ అయినంక ప్రభుత్వ ఆదాయం పెరిగింది కదా.ప్రభుత్వ నిర్ణయానికి మేమంతా సహకరిస్తున్నాము కదా. ఇంతటితో తృప్తి చెందకుండా మధ్యలో ఈ కార్పొరేట్ కంపెనీ ఇన్వల్వెమెంట్ ఎందుకు.కార్పొరేట్ కంపెనీతో లారీ ఓనర్లకు, ఇసుక వినియోగదారులకు అవసరమేముంది.లోడింగ్ వేగవంతం చేసి, సీనరేజి చెల్లించినంత (35 టన్నులు) లోడ్ చెయ్యండి ఇసుక ధరలు మరింత తగ్గుతాయి.తెలంగాణ మైన్స్ %డ% ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్.తెలంగాణ ఇసుక లారీ ఓనర్ల జేఏసీ.

# తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది

**జేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపూర్ మార్చి 22 :( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి  పాల్గొని మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి  శతజయంతోత్సవాలలో భాగంగా అటల్ బీహార్ వాజ్పేయి దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు అదేవిధంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ గురించి నరేంద్ర మోడీ  చేస్తున్న కృషిని వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానం వలన దేశ ప్రజలకు మరియు దేశ అభ్యున్నతికి కలిగే ప్రయోజనాలను  ప్రజలకు వివరించి చెప్పాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని దానికోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేదాక ఎప్పటికప్పుడు ప్రజల తరఫున పోరాటాలు చేయాలని దానికోసం ప్రతి గ్రామంలో  ప్రజల తరఫున దరఖాస్తులను స్వీకరించి,ప్రభుత్వ అధికారులకు అందజేయాలని అవి నెరవేరనియెడల ప్రజల తరఫున ఉద్యమాలను ఉదృతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలని వారు దిశా నిర్దేశం చేయడం జరిగింది. తదనంతరం సంస్థాన్ నారాయణపురం మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లన్ని ఎండిపోయి వరి పొలాలన్నీ పూర్తిగా ఎండిపోయాయని దానివలన మండలంలోని రైతులందరూ నష్టపోయారు కాబట్టి ఎండిపోయిన ప్రతి వరి పొలానికి ఎకరానికి 30 వేల చొప్పున ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించడంతోపాటు మండలానికి శివన్న గూడెం ప్రాజెక్టు ద్వారా గాని,ఇబ్రహీంపట్నం చెరువును రిజర్వాయర్ గా చేసి మండలానికి నీరు అందించాలని అదికూడా సాధ్యం కానియెడల మూసి జలాలను శుద్ధిచేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు భారతీయ జనతా పార్టీ తరపున సంస్థాన్ నారాయణపురం మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి  జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడు,భాస్కర నరసింహ గౌడ్,జక్కర్తి బిక్షం,నందగిరి జగత్ కుమార్,బండమీది కిరణ్,సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి వెంకటేశం గౌడ్,కోడూరి బీరప్ప,ఆంబోతు హాతీరామ్ నాయక్,గూడూరు ఇంద్రసేనారెడ్డి,నర్రి నరసింహ,ఆత్కూరి రాములు,జక్కర్తి నరసింహ,గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,ఎలిజాల శీను,ఏనుగు బుచ్చిరెడ్డి,బద్దం యాదయ్య గౌడ్,వీరమల్ల జంగయ్య గౌడ్ సురపల్లి శివాజీ,గుండె మల్లేష్ యాదవ్,కొర్ర నరేందర్ నాయక్,సామ వెంకట్ రెడ్డి,నెల్లికంటి శ్రీశైలం,గూడూరు మంజునాథరెడ్డి,కట్కూరి శ్రీకాంత్ గౌడ్,ముక్కెర్ల లింగస్వామి యాదవ్,చిలువేరు వెంకటేష్,సుర్వి వెంకటేష్ గౌడ్,గూడేల్లి బాలరాజు,ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి,సుర్వి శేఖర్ గౌడ్,సామ రఘుమారెడ్డి,గోపాల్,మారసాని సాయి,ఓర్సు విజయ్,తిరుమల్ రెడ్డి,మండల వ్యాప్తంగా ఉన్న భారతీయ జనతా పార్టీ భూత అధ్యక్షులు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికులకు మీ సేవలో తంబు విధానాన్ని రద్దు చేయాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్..**




సంస్థాన్ నారాయణపూర్ మార్చి 22:( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలోనిభవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో  నమోదు చేయుటకు మీ సేవలో ఏర్పాటు చేసిన తంబు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం కోప్పు సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్,  సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బాక సంజీవ, ప్రధాన కార్యదర్శి చిలువేరు అంజయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘ%శీ% నాయకులు సుక్క యాదయ్య, బోయ శంకరయ్య, జనగాం శంకరయ్య, సిరుపంగి గాలయ్య, గోల్లూరి సత్యనారాయణ, ఈద మల్లయ్య, కందుల మోహన్, దుబ్బాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్లను వెంటనే నిర్మించాలంటూ సీపీఎం పాదయాత్ర

**రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి మృతులు, బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**




మిర్యాలగూడ ,మార్చి 22 :-( వార్త మిర్రర్)నార్కెట్పల్లి- అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. బైపాస్ లోని వై జంక్షన్ వద్ద నుంచి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర జరుగుతున్న సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేస్తుండగా ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలోని డిఏఓశ్రీనివాస్ శర్మ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారని దీనివల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం అయ్యారని తెలిపారు. వై జంక్షన్ చౌరస్తా, రవీంద్ర నగర్ క్రాస్ రోడ్ చింతపల్లి బైపాస్, ఈదులగూడ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్లు బ్రిడ్జిల నిర్మిస్తామని గత ఆరు నెలల క్రితం సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత శంకుస్థాపన భూమి పూజ చేయించారని తెలిపారు. భూమి పూజ జరిగే ఆరు నెలలు దాటిన ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, నిత్యం ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ప్రభుత్వం నుండి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర చేశామని ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశు రాములు, పి.వరలక్ష్మి, చౌగాని సీతారాములు, ఆయూబ్, ఎండి.అంజద్, అరుణ, దేశిరం నాయక్, రాంచంద్రు, కోటిరెడ్డి, దయానంద, పి.గోవర్ధన, ఊర్మిల, మున్ని, కౌసల్య, రాంరెడ్డి, కృపాకర్రెడ్డి, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, కోన్రెడ్డి వెంకట్రెడ్డి, బీబమ్మ, సూర్యం, చౌగాని బిక్షం, లింగయ్య, రామకృష్ణ, క్రాంతి, జగన్నాయక్, సాంబ నాయక్ పాల్గొన్నారు.

# నీటి ఆవశ్యకతపై అవగాహనా




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వరల్డ్ వాటర్ డే సందర్భంగా కొండాపూర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో  నీరు పొదుపు, ఇంకుడుగుంతలు అవసరం, నీటిని వృధా, తగ్గించడం,రాబోవు రోజులలో నీటి కష్టాలు ఎలా ఎదుర్కోవాలనే అంశం పై %శ్రీ% వాటర్ వర్క్స్ సిబ్బంది  అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో  వాటర్ వర్క్స్  జీ ఎం. రాజేష్, డి జీ ఎం శరత్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ మేనేజర్ సందీప్, డోయేన్స్ మేనేజర్ విక్రమ్ రెడ్డి, ఏ, బి, సి, బ్లాక్ అసోసియేషన్ వారు కత్తుల శివకుమార్, జగన్మోహన్ రెడ్డి, ప్రసాద్ రావు. డాక్టర్ మల్లేష్ శ్రీరాంనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



# మృతి చెందిన ఓరుగంటి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ఆర్థిక భరోసా.

**ఓరుగంటి శ్రీనివాస్ మృతి చెందడం బాధాకరం-డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీనివాస్ అకాల మరణం చెందగా వారి కుటుంబానికి అండగా ఆర్.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన వంతు తక్షణ సహాయంగా 5000/వేల రూపాయలు ఓరుగంటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ ధైర్య పడవద్దు అండగా ఉంటామని తెలిపారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజ్, రాంపల్లి మల్లేష్ గౌడ్, ఓరుగంటి కృష్ణ గౌడ్, ఓరుగంటి నాగరాజు గౌడ్, తదితరులు ఆర్థిక సహాయాన్ని అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు



# కాశి గూడెం స్థానిక మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**- మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల ఉద్దేశం-షేక్ కైసర్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం కాశీగూడెం లోని స్థానిక మజీద్ ఏ తఖ్వా మసీదు లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదిన ఉపవాస (రోజా) దీక్షలను పురస్కరించుకొని స్థానిక ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మాట్లాడుతూ  మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని తమ జీవిత సౌదాల్ని ,సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,చాంద్ సాబ్, కరీమ్ సాబ్,మాధార్,నజీర్,హైమాత్,గాలిబ్,మౌలానా,జిలానీ,షరీఫ్,ఖాసీం,రహీమ్,సలీం,యాకూబ్,బోడపట్ల వెంకట్ రెడ్డి,చిన్నారులు మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో 23న రాష్ట్ర రైతు సంఘం 15వ మహాసభ



మిర్యాలగూడ మార్చి 22:- (వార్త మిర్రర్) రైతుల సమస్యల పరిష్కారమే ఎజెండగా రైతు సంఘం మహాసభ జరుగుతుందని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23న దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి జిపి రెడ్డి గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 15వ మహాసభ జరుగుతుందని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఆల్ ఇండియా కిసాన్ (ఏఐకెఎస్) ఉందన్నారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం తాకట్టు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం స్వామినాథన్ కమిషన్ సూచనలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మాజీ శాసనసభ్యులు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జని యాదగిరిరావు హాజరవుతారన్నారు



# వెంకటేశ్వర్ల స్వామి దేవాలయంను సందర్శించిన కల్వకుటుంబం

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 22:సైనిక్ పూరి వినోబా నగర్ లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలంగాణ వైశ్య చైర్మన్ కల్వ సుజాత గుప్త కుటుంబ సభ్యులు సందర్శించారు.ఇటీవల కల్వ సుజాత కుమారుడు వివాహం జరిగిన సందర్భంగా కుమారుడు,కోడలు (నూతన వధూవరులు) శనివారం స్వామివారిని దర్శించుకున్నారు.వారికీ ఆలయ కమిటీ అధ్యక్షుడు  కాసం వెంకట్ హరి స్వాగతం పలికి వేద పండితుల చేత ఆశీర్వవచనం అందజేసారు.అనంతరము అన్న ప్రసాద సేవ,అన్నా ప్రసాద వితరణ ను ఏర్పాటు చేశారు.తెలంగాణ వైశ్య చైర్మన్ కల్వ సుజాత గుప్త కుమారుడు, కోడలు వధూవరులను ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సంతోష్,ఆలయ కమిటీ సభ్యులు ఉమ్మడిగా నూతన వధూవరులను ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ,రామారావు, యమా రవీందర్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం అందరు కృషి చేయాలి

### నల్గొండ అడిషనల్ ఎస్. పి (స్పెషల్ బ్రాంచ్ ) రమేష్

### నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)




భారత విద్యార్థి ఫెడరేషన్, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సే. నో. టు. డ్రగ్స్ అనే నినాదంతో 2కె రన్ ఎన్. జి కళాశాల నుండి బస్ స్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ 2కె రన్ ను నల్గొండ అడిషనల్ ఎస్. పి (స్పెషల్ బ్రాంచ్ ) రమేష్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్ పి రమేష్ మాట్లాడుతూ... దేశంలో అధిక శాతం ఉన్నా యువత డ్రగ్స్, గంజాయి బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు . డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగ మార్చడానికి జిల్లా ఎస్. పి శరత్ చంద్ర పవర్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు,స్పెషల్ కిట్ల ద్వారా గంజాయి తాగే వారిని గుర్తించి మొదటి సారి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. గంజాయి, డ్రగ్స్ అమ్మేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారి క్రిమినల్స్ గా మారుతున్నారు. ఈ మహమ్మారి ని అరికట్టి యువత మంచి వైపు ప్రయాణించే విదంగా చేయడం మనందరి బాధ్యత అని అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ చేస్తున్న కృషి లో మేము సైతం అట్టి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ సంఘాలను అభినందించారు. అదేవిదంగా డి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్ లు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాని గడ గడలండించి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయ సాధన కోసం ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ సమాజ మార్పు కోసం కృషి చేస్తుంది. మహనీయులు కలలు కన్నా సమాజం కోసం యువత, విద్యార్థులు పని చేయాలి. గంజాయి, డ్రగ్స్ యువతను చైతన్య రహితలు గా చేస్తూ అనేక మంది ప్రాణాలు తీస్తుంది.ఆ మత్తులో అనేక నేరాలు చేస్తూ సంఘ విద్రోహ శక్తులుగా మారె ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమం లో ఐలు జిల్లా అధ్యక్షులు ఆనంతుల శంకరయ్య ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ నాయకులు గుండాల నరేష్, కట్ట లింగస్వామి, నల్పరాజు సైదులు , కోట్ల అశోక్ రెడ్డి, పాలది కార్తీక్, మరుపాక కిరణ్, కావ్య, స్పందన,పోకల శశి,సైఫ్, సాయి, నవదీప్,బీమగాని గణేష్, షరీఫ్,బాలరాజు, మహేష్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి

### డివిజన్ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తేవడానికి కృషి

### డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చిన కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి



ఎల్బీనగర్, 21 మార్చి: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీలో అభివృద్ధి ఎన్ని కోట్ల నిధులు తేవడానికి అయిన తాను పోరాటం చేస్తానని డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి56 లక్షలతో ముంజూరైన 40 ఫీట్ల రోడ్డును పరిశీలించారు. అదేవిధంగా కాలనీ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 3 నెలలలో ప్రధాన రోడ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. తమ కాలనీ అభివృద్ధి కోసం అన్ని విధాల సహకరిస్తున్న కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి ని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమలో కాలనీ ప్రసిడెంట్ ముకుందరాజ్, సెక్రటరీ పడమటి జైపాల్ రెడ్డి, కాలనీ యువ నాయకుడు క్రాంతి కుమార్, కాలనీ పెద్దలు అరుణ్ కుమార్,పాపి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నారాయణ,దశరథ,ప్రవీణ్, వెంకన్న గౌడ్, వెంకట్ రెడ్డి, భాస్కర్ శర్మ, మోహన్ రెడ్డి, బిల్లపాటి నరసింహారెడ్డి, సత్తయ్య,ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, వెంకటేష్, నరసింహారెడ్డి,చెన్నయ్,మహమ్మద్, రవీందర్ రెడ్డి, లక్ష్మీకాంత్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండడానికా..? అమ్మడానికా..?

- మరమ్మతుల పేరుతో గోడలు కూల్చివేత
- అసలైన లబ్ధిదారులకి న్యాయం జరిగేనా
- ఇంత జరుగుతున్న పట్టించుకోని అధికారులు







కల్వకుర్తి మార్చ్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-పేదోడి సొంతింటి కలను రెండు పడకగదుల ఇండ్ల ద్వారా సాకారం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం పేదలు సర్కారు ఇచ్చే ఇంటి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూశారు. అసలు పేదవారి ఆశలు ఫలించయా అంటే లేదనే చెప్పాలి. కల్వకుర్తి లో మాత్రం పేదవారికి అందాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు దళారుల ద్వారా ధనికుల చేతిలోకి వెళ్లాయి. మరమ్మతుల పేరుతో ఇండ్ల మధ్యలో ఉన్న గోడలను తొలగించడం ద్వారా అసలు సమస్య మొదలైంది. ఇతర లబ్ధిదారుల ఇండ్లకు పెద్ద తలనొప్పిగా మారింది.గోడలు కూల్చడం ద్వారా పక్క రూములో గోడలకు పగుళ్లు రావడం జరుగుతుందని చెప్పిన వినిపించుకోవడంలేదని పేద లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇతరులకు విక్రయిస్తున్నారనీ ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అమ్మడం..కొనడం.. రెండూ నేరమే. అమ్ముతున్నవారిపైనా, కొనేవారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అసలైన లబ్ధిదారులు కోరుతున్నారు.

## నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీరాములు అందెల

### రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించనుంది



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 22

ఇటీవల రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని శనివారం శంషాబాద్ లోని వారి నివాసంలో లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ గారి సారిద్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించబోతుందని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ప్రజా ప్రతినిధులను భారతీయ జనతా పార్టీ సాధించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి కో కన్వీనర్ సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్, మున్సిపాలిటీ అధ్యక్షులు బరిగెల హేమలత రాజు గౌడ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, తుక్కుగూడ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చిన్న జయంతి బ్రహ్మోత్సవ ఏర్పాట్లును పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) మార్చి 22

జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి 11-4-2025 నుండి 13-04- 2025 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవ ఏర్పాట్లును పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. శనివారం రోజున జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాల సందర్భంగా సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తేదీ 11-04-2025 నుండి 13.04 2025 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్ల పై కలెక్టర్ స్వయంగా అధికారులతో కలిసి భక్తులు స్నానమాచరించే పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది కలగకుండా లైట్స్, చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణం, ఆలయ పరిసరాలలో నిత్యం శానిటేషన్ నిర్వహించాలని తెలిపారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు లను సిద్దం చేయాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల్ ఆర్డీవో, డిపిఓ మదన్ మోహన్, డీఎస్పీ రఘు, సీఐ, ఎస్ఐ, తహసీల్దార్లు,ఎంపీడీవోలు, ఆలయ ఈఓ, మున్సిపల్ అధికారి, మిషన్ భగీరథ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లడ్డు ప్రసాదం సేవలో శ్రీ రామ సేవా సమితి సభ్యులు



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 22 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన శ్రీరామ సేవా సమితి 12 మంది సభ్యులు గోనె రాములు ఆధ్వర్యంలో శనివారం రోజు రాజన్న సిరిసిల్లలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో లడ్డు ప్రసాదం సేవకు తరలి వెళ్లారు.



## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీచే ప్రశాంసించబడ్డ ఉపాధ్యాయునికి సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 22

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చే ప్రశాంసించ బడ్డ ఆదివాసి తోటి జాతి ముద్దుబిడ్డ ను ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కురుసంగా వేణు శాలువతో సత్కరించి సన్మానించారు. తన జాతిలో పుట్టిన ఒక విద్యా చుక్కల లో వెలుగుతున్న వర్ణించలేని గొప్ప నక్షత్రం తొడిసం కైలాస్ ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా ఉండి ఆదివాసి జాతిల గోండు కొలమి భాషల పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఒక కంప్యూటర్ ఈ కరణ. విద్యా విధానం డిజిటలేషన్ గ్రామీణ గూడ ప్రాంతాలలో తాను విద్యాబోధన విధానం మరియు సంస్కృతి పరిరక్షణలో భాగంగా భాష గోండి భాష సాహిత్యంలో పాండవుల మహాభారత్ తదితర పుస్తకాలు, సాంస్కృతిక అభ్యుదయ కార్యక్రమాలు చేస్తున్నందున, భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ మనకి బాత్ కార్యక్రమంలో మనసుండ తన గురించి ప్రశంసిస్తే తుడుస్సం కైలాస్ టీచర్ ఎంతో ఎదిగినప్పటికిని ఒదిగినట్టే ఉన్నారని ఏ మాత్రం గొప్పగా లేని ఆదర్శ టీచర్ అని సామాన్యంగానే ఉంటుంరని యావత్ అదిలాబాద్ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం కార్యదర్శి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అభినందనలు పరంపర కొనసాగుతూనే ఉన్నాయి. జగిత్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుసంగా వేణు అన్నారు.



### అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి

### మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 22

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో శుక్రవారం రోజున కురిసిన అకాల వర్షానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు నష్టపోయారు. ముఖ్యంగా మొక్క జొన్న, నువ్వు, వరి, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ సంవత్సరం రైతుకు దిగుబడి లేక, పెట్టు బడి రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. దానికి తోడు ఈ అకాల వర్షం రైతును తీవ్ర నష్టానికి గురి చేసింది. శనివారం రోజున మండల వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని గొల్లపల్లి మండల వ్యవసాయ అధికారిని కరుణ కి వినతి పత్రం అందచేయడం జరిగినది.



## శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని సందర్శించిన నంగానాగ సాధు అఘోరి బాబాలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 22 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్ లెనిన్ నగర్ లో వెలిసినటువంటి శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు జగదాంబ అమ్మవారి దేవాలయం నీ దర్శించుకున్నన నంగా నాగ సాధు అఘోరి బాబాలు ప్రత్యేక పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మీర్పేట్ ఎక్స కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ అఘోరి బాబాలను దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం అగోరి బాబాలు మాట్లాడుతూ ఈ యొక్క మందిరం చాలా విశిష్ట కలిగినది ఇక్కడ జగదాంబ అమ్మవారు నిజ స్వరూపంగా వెలిసిదని శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కూడా ఎంతో సత్యముగల దేవుడు అని దర్శించుకున్న వారికి కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఇక్కడ అమ్మవారు మహిమగల అమ్మవారని అగోరి బాబాలు అన్నారు



## బడంగ్పేట్ లొ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన...బోర్ర రవి మాదిగ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 22 ...

శుక్రవారం బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందినందుకు ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వంక ఉపేందర్ గ్రామ అధ్యక్షులు వంక ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ మాదిగ పెద్దల సమక్షంలో నాదర్గుల్ గ్రామంలో విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు మస్కూరి సుధాకర్ బోయిని ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు

# అప్రజాస్వామీకంగా ఇచ్చినటువంటి సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు...ఓయూ విద్యార్థి సంఘాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 22... ఓయూలో అప్రజాస్వామికంగా ఇచ్చిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగితే శనివారం ఓయూ పరిధిలోని వివిధ హాస్టల్లో విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, పరిపాలన అధికారులు విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి మేము సమ్మతంగా లేమని గత రెండు నెలలుగా విద్యార్థులను కలవడం లేదు, సమస్యలను పరిష్కరించడం లేదు వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఓయూలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతూ ఓయూ పరిపాలన భవనం చుట్టూ తిరుగుతూ సమస్యల పరిష్కరించాలని ముఖ్యంగా 2017, 2018 బ్యాచ్ పీహెచ్డీ గడువును పెంచాలని, అదేవిధంగా ఇటీవల విడుదల చేసిన పిహెచ్డి అడ్మిషన్ల నోటిఫికేషన్ లో ఖాళీలను పెంచాలని, వికలాంగుల విద్యార్థుల మెస్ సమస్య పరిష్కరించాలని, గ్రంథాలయంలో పరిశుభ్రమైన వాటర్, యూనివర్సిటీ మెస్ లలో నాణ్యమైన భోజనం పెట్టాలని విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్న వారు అన్నారు. ఈ సందర్భంలో ప్రస్తుత వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం గారు సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ఓయూలో పోలీసు రాజ్యం నడిపిస్తున్నారు . అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు అత్యధిక నిధులు కేటాయించి టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యా అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో 15% నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం 7.5% బడ్జెట్లో నిధులు కేటాయించి విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని వారు అన్నారు. ఇందులో భాగంగానే ప్రజాస్వామిక గొంతుకైనటువంటి ఓయూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారన్న కుట్రతో ఉస్మానియా యూనివర్సిటీలో గొంతు ఓకే కుట్రలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా ఓయూ విసి, రిజిస్ట్రార్ ఇటీవల 13 మార్చ్ 2025 రోజున ధర్నాలు చేయకూడదని, నినాదాలు ఇవ్వకూడదని, నిరసన తెలుపకూడదని అప్రజాస్వామీక, నియంతృత్వ వైఖరితో సర్క్యులర్ ను విడుదల చేసింది. ఈ సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాలు గా గత



వారం రోజులుగా శాంతియుతంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులను, ప్రొఫెసర్లను, నాన్ టీచింగ్, స్టాఫ్ వర్కర్లను అందరిని ఐక్యం చేస్తూ ఉద్యమాలు నిర్వహిస్తుంటే సర్క్యులర్ను వెనక్కి తీసుకోకుండా వందల మంది పోలీసులతో ఓయూ ను పోలీస్ క్యాంపు గా మార్చి హాస్టల్ లోకి వచ్చి, లైబ్రరీ లోకి వచ్చి, క్లాస్ రూమ్ తరగతిలోకి వచ్చి ఎక్కడికక్కడ విద్యార్థులను అరెస్టు చేస్తున్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సర్క్యులర్ వెనక్కి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకంగా ఓయూలో విద్యార్థులు కలుపుకొని పోరాటాలు విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.అరెస్ట్ అయిన వారిలో ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య, ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, బిఆర్ఎస్వి కార్యదర్శి బొల్లు నాగరాజు యాదవ్,బిఆర్ఎస్వి ఓయూ నాయకులు ఏల్పుకొండ రామకృష్ణ , ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి ఉప్పల ఉదయ్ కుమార్, భగత్, బిఆర్ఎస్వి ఓయూ నాయకులు సాయి గౌడ్ వున్నారు.

# రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

దేవరకొండ మార్చి 22 వార్తా మిర్రర్ :రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామం లో శుక్రవారం రాత్రి శుభమస్తు గార్డెన్ లో జరిగిన సిపిఐ పడమటి పల్లి గ్రామ శాఖ మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరైె సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి.... మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానలలో పోటీచేసి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని కోరారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...దేవరకొండ నియోజకవర్గానికి సాగునీరు అందించే దిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రైతు బంధు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు ఇచ్చే పక్రియ వెంటనే చేపట్టి అర్హులైన వారికి ఇవ్వాలన్నారుఈ మహాసభ




మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య గారి అధ్యక్షతన జరిగింది మహాసభ అనంతరం సిపిఐ గ్రామ శాఖ నూతన సమితి ని, మహిళా సమాఖ్య, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ ఏఐవైఎఫ్ ప్రజా సంఘాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు వలమల్ల ఆంజనేయులు,గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు గంగిడి రాంరెడ్డి, గ్రామ శాఖ సహాయ కార్యదర్శులు కాటం గోవర్ధన్, కడారి నర్సింహా, మహిళా సమాఖ్య మండల నాయకురాలు పల్లె లాలమ్మా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర భారీములు, ఏఐవైఎఫ్ నాయకులు ఉడుత జంగయ్య పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముదిగొండ, పడమటీ పల్లి గ్రామాలలో వాటర్ షెడ్ యాత్ర

## వాటర్ షెడ్ యాత్ర పై అవగాహన కల్పించిన డిఆర్డిఓ పీడీ శేఖర్ రెడ్డి

దేవరకొండ మార్చి 22 వార్త మిర్రర్ :వాన నీటిని సంరక్షించి భూగర్భజలాలను పెంచడమే వాటర్ షెడ్ పథకం ముఖ్య ఉద్దేశమని నల్లగొండ జిల్లా డిఆర్డిఓ పీడీ శేఖర్ రెడ్డి దేవరకొండ మండలం ముదిగొండ పడమటి పల్లి గ్రామాలలో వాటర్ షెడ్ యాత్రను స్థానిక ఎంపీడీవో డానియేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పి డి ఆర్ డి ఓ పీడీ శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూఅడవుల నరికివేత, అమితంగా పశువుల మేపకం, విచక్షణా రహితమైన భూవినియోగం, అలాగే విచక్షణా రహితమైన సేద్య పద్ధతులను అవలంబించడం మూలంగా పరీవాహక ప్రాంతాలు విపరీతంగా నేల కోతకు గురై వర్షాలను కోల్పోయి, కురిసిన వర్షపు నీరు నేలలో ఇంకక సముద్రం పాలయ్యే పరిస్థితులేర్పడి వాటి ఉత్పాదకతను కోల్పోయి, నిర్వీర్యమై ఆ ప్రాంతవాసుల బతుకుతెరువులు భారంగా తయారయ్యాయి అని వీటన్నింటినీ సరిదిద్ది ప్రజలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే వాటర్‌షెడ్ కార్యక్రమాల ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు.ఒక వాటర్‌షెడ్‌లో సేద్యయోగ్యమైన నేల, సేద్యయోగ్యం కాని నేల, అలాగే వాగులు లేదా ప్రవాహాలు చిన్నపాటి లోయలూ ఉంటాయి అని వాటర్‌షెడ్‌లను శిఖరం నుండి లోయకు ట్రీట్‌మెంట్ (నిర్వహణ) చేస్తారు అని“ఎక్కడ పడిన వర్షపు నీటి చుక్కను అక్కడ ఇంకేలా చేయడం”, ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు.ఈ ధ్యేయాన్ని సాధించడానికి మనం వాలు నేలలు గల రైతాంగానికే చక్కని మార్గం చూపాలి అని అదే వాలుకడ్డంగా (కాంటూరు) సేద్యం వాలుకడ్డంగా దున్నాలి, వాలుకడ్డంగా విత్తాలి, వాలుకడ్డంగా అంతరకృషి చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.మెట్ట రైతుకు వేద మంత్రాలు,




మూల సూత్రాలు కావాలి. ఈ అంశంపై నూటికి నూరు శాతం సాధిస్తే అవి ఎంతో సాధించిన వాటర్‌షెడ్‌లు అనవచ్చు.వాలుకడ్డంగా సేద్యం చేస్తూ కొద్ది మాత్రం పెట్టుబడులు పెట్టినప్పుడు, దిగుబడులు ఇబ్బడిముబ్బడవుతాయి. సాగునీటి దిగుబడులకు సరితూగుతాయి. రైతు ఆర్థికస్థితి పెరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డి ఆర్ డి ఓ పీడీ శేఖర్ రెడ్డి, దేవరకొండ ఎంపీడీవో డానియల్ ఏపీ డి సరస్వతిమిర్యాలగూడ క్లస్టర్ ఏపీ డి శారద బాలకృష్ణ టెక్నికల్ ఆఫీసర్ పరమేష్ ఏపీవో నాగార్జున ఏపీ డి అనిత ఏపిఎం జయ ప్రసాద్ సి సి ఎస్ గోలి శ్రీను దశరథం వివో ఎస్ వసంత కార్యదర్శులాలమ్మ రాధా ముదిగొండ మాజీ ఎంపీటీసీ జీవన్ రెడ్డి మాజీ సర్పంచ్ నర్యా నాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నర్ర బాలు మాజీ సర్పంచు రేపాని ఇద్దయ్య నేనెవరు శ్రీను నాయక్,వాటర్షెడ్ మాజీ చైర్మన్ జైహింద్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ సతీష్ వాటర్ షెడ్ కమిటీ సభ్యులు , హార్టికల్చర్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు మత్స్యశాఖ అధికారులు పర్యావరణ శాఖ అధికారులు గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నీటి వృధాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి... డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 22 ....ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హైదరాబాద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ భవిష్యత్తులో నీటి సమస్యలను ఎదుర్కొనడంలో అందరికి బాధ్యత ఉందని, నీటి సద్వినియోగం మరియు దానిని వృథా కాకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని సూచించారు. మన దైనందిన జీవితాల్లో నీటి విలువను గుర్తించి, దాన్ని రక్షించడంలో భాగస్వాములమవుదాం అని ప్రజలను కోరారు.ఆమె ఇంతటితో ఆగకుండా, నగరంలోని నీటి రీసైక్లింగ్ పథకాలు, వర్షపు నీటి నిల్వాలు, మరియు నీటి పొదుపు చర్యల గురించి వివరించారు. ఇప్పటికే అమలు చేస్తున్న ప్రాజెక్టులు, వాటి ప్రాధాన్యత మరియు ప్రజల భాగస్వామ్యంతో అవి మరింత విజయవంతం అవుతాయని ఆమె చెప్పారు.....నగర ప్రజలకిచ్చిన సందేశం:ఇంట్లో, కార్యాలయాల్లో నీటిని వృథా చేయకుండా ఉపయోగించుకోవాలని,వర్షపు నీటిని భద్రపరచేందుకు చెరువులు, కుంటలు, మరియు రేన్ వాటర్ హార్వెస్టింగ్ పద్ధతులను ప్రోత్సహించాలి.నీటి పారుదల పద్ధతుల్లో ఆధునిక విధానాలను అనుసరించి నీటి వినియోగం తగ్గించుకోవాలన్నారు.ప్రభుత్వం చేపట్టిన పథకాల కోసం సహకరించాల్సిందిగా, భవిష్యత్తు తరాల కోసం నీటి రక్షణ బాధ్యతగా భావించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# అకాల వర్షంతో అన్నాదాతకు అపార నష్టం పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 22

జగిత్యాల జిల్లాలో అకాల వర్షం అన్నదాతను ఆగం చేసింది. గాలివాన వడగళ్లు రైతన్నను కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో అన్నదాతలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు.నాలుగైదు రోజులుగా 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైన జగిత్యాల జిల్లాలో అకాల వర్షం అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తుంది. గాలివాన, వడగళ్లు రైతన్నకు అపార నష్టం మిగిల్చింది. జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురియడంతో చేతికందే దశలో ఉన్న పంటలు దెబ్బతిన్నాయి. జగిత్యాల జిల్లా లోని రాయికల్ మండలం లో గాలి వానతోపాటు పలుచోట్ల వడగండ్లు పడ్డాయి. గాలివానకు వందల ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు నేలవాలాయి. పలు చోట్ల వడ్లు రాలి, మామిడి కాయలు రాలిపోయాయి. కూరగాయ తోటలు దెబ్బతిన్నాయి. చేతికందే దశలో ఉన్న పంట దెబ్బతినడంతో రైతన్నలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. ఎకరాన 40 వేల వరకు పెట్టుబడి పెట్టామని ప్రస్తుతం పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితులో ప్రభుత్వాన్ని ఆదుకొమ్మని వేడుకుంటున్నారు.

# ప్రసాద్ ఐ ల్యాబ్ ప్రముఖ డాక్టర్స్ తో ఉచిత కంటి పరీక్షలు..ఇంద్రావత్ రవి నాయక్

## బడంగ్పేట్ లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన...బోర్ర రవి మాదిగ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 22 ...



మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ చింతలకుంట అంగన్వాడి కేంద్రం దగ్గర ప్రసాద్ ఐ ల్యాబ్ లో పనిచేస్తున్నటువంటి ప్రముఖ డాక్టర్స్ తో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడునని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్స కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఉచిత కంటి పరీక్షలు క్యాంపులో వృద్దులు, చిన్న పిల్లలకు కంటి సమస్యలు ఉన్న వాళ్ళు చింతలకుంట అంగనవాడి స్కూల్ దగ్గరికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని కంటి పరీక్షలు చేసిన తర్వాత ఎవరికైతే కంటి సమస్య ఉంటే ఆపరేషన్ ఉచితంగా చేపడుతుందని తెలియజేయడం జరిగింది తేదీ 22-03-2025 నాడు సమయం 11:30. 4:00 వరకు ఉంటుంది ముఖ్యంగా గమనిక మీ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాల్సిందిగా కోరుతున్నాంఈ అవకాశాన్ని డివిజన్ వాసులు మరియు ఇతర కాలనీవాసులు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుకన్య కుమారి మరియు కాలనీవాసులు నాయకులు రాజ్ కుమార్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు




# లాలాపేట్ సీతా రామాంజనేయ భజన సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన

సికింద్రాబాద్, వార్త మార్చి 22... లాలాపేట సీతారామాంజనేయ భజన సమాజంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేషమైన స్పందన లభించిందని భజన సమాజం అధ్యక్షులు పోచయ్య యాదవ్ తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ వైద్య శిబిరంలో జనరల్ వైద్య పరీక్షలతో పాటు ఈసీజీ, బీపీ, షుగర్ టెస్టులు, కంటి పరీక్షలు, డెంటల్ పరీక్షలు వంటి వైద్య సేవలను అందించినట్లు తెలియజేశారు. ఆరోగ్య సూచనలు, సలహాలు అందించారు. ఈ వైద్య శిబిరం లాలాపేట వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన భజన సమాజం కార్యవర్గానికి, వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతిమ హాస్పిటల్ వైద్యులకు, సాయి నేత్రాలయ వైద్యులకు, స్పార్క్ లెస్ డెంటల్ వైద్యులకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాలాపేట సీతారామాంజనేయ భజన సమాజం సెక్రెటరీ లక్ష్మణరావు, కార్యవర్గ ప్రతినిధులు ఎంపీ ప్రకాష్ రావు, రాందాస్, ఎంపీ కృష్ణారావు, నాగేశ్వరరావు, బిక్షపతి, ప్రమోద్, తిరుమలేష్, శ్రీధర్, కే. భాస్కర్, గౌడ్ సాయినాథ్ తదితరులున్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

మిర్యాలగూడ మార్చి 22:-( వార్త మిర్రర్) ఎస్ఎస్సి పరీక్షల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలను శనివారం తనిఖీ చేశారు. మిర్యాలగూడ పరీక్ష కేంద్రాల్లో 2737 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 2730 మంది హాజరయ్యారు ఏడుగురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంలో ఎంఎఓ సైదానాయక్, తహసిల్దార్ సైదులు, ఎస్ఐ సైదయ్య వారి వెంట మండల విద్యాధికారి లావూరి బాలు పాల్గొన్నారు



# ఆస్తి పన్ను బకాయిదారుల ఆస్తులను సీల్ చేయటంతో పన్నులు చెల్లిస్తున్న బకాయి దారులు

మిర్యాలగూడ మార్చి 22:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఒక వైపు అధికారులు ఆస్తి పన్నులు చెల్లించని వారి ఆస్తులకు సీలు వరస్తుండగా మరో వైపు సీలు వరకు ఎందుకు పోవాలని పన్నులు చెల్లిస్తున్నారు. రూ. 1,22,012లు బకాయి ఉన్న ఎం. సోమమ్మకు రెడ్ నోటీసు, రాచురి విజయలక్ష్మి రూ. 1,31,300లు బకాయి ఉండటంతో రెడ్ నోటీసు, టిఎన్జిఓస్ షాపులు రూ. 4,26,624లు బకాయి ఉండగా రెడ్ నోటిస్ అందజేశారు. అదేవిదంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం రూ. 98,702లు ఆస్తి పన్ను బకాయి చెల్లెస్తూ కమీషనర్ ఎండి. యూసుఫ్ కు అందజేశారు. రెడ్డి కాలనీలో న్యూ మూన్ స్కూల్ రూ. 2,37,344లు చెక్కు అందజేశారు. ఎం. పాండురంగాచారి రూ. 1,33,770లు చెల్లించారు. టీజీ ఎస్పీడిసిఎల్ డివిజన్ కార్యాలయ బకాయి చెల్లించాలని ననోటిస్ అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి పాల్గొన్నారు.



# వర్షపు నీటి ముంపు ప్రజలకు భోజన సౌకర్యం కల్పించిన చేసిన కాంగ్రెస్:

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 22: శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి అంబేద్కర్ నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మోరాళ్లలోతు నీరు రోడ్లపై ఇండ్లలోకి వచ్చిచేరడంతో అంబేద్కర్ నగర్ ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. దీంతో శనివారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ప్రజలకు బోజనాలు ఏర్పాటు చేసి వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ నూతన కంటి రాజు, టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్ఎర్ మోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లం నరేష్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే ఇలా ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చిచేరడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యదర్శి చిలుక నరేష్, ఏర్పుల సుజాత, టిహెచ్, బాల్ రాజ్, గ్రద్ద క్రాంతి, ఎన్ఎస్ఈయూఐ అధ్యక్షులు గౌడెల్లి రాకేష్, చందానాయక్, రాజశేఖర్, అబ్రహం, గౌరెల్లి సావిత్రితో పాటు వలువురు పాల్గొన్నారు.